W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

19-1-2026



## మహా తెలుగు దిన పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

మహా తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు.





### అయోధ్య రామమందిరాన్ని తలపించేలా

# భద్రాచల రామ మందిర నిర్మాణం

## దక్షిణ అయోధ్యపై సీఎం రేవంత్ కీలక ప్రకటన

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హర్షాతిరేకాలు
- ఆలయ నిర్మాణానికి కావలసిన భూసేకరణ పూర్తయిందని వెల్లడి
- ఎదులాపురంలో రూ.362కోట్లతో పనులు
- ఖమ్మం కాంగ్రెస్‌లో సీఎం జోష్

ఖమ్మం జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాలజల్లు కురిపించారు. ఒక్క పర్యటనతో అందరినీ ఆనందపరిచారు. ఖమ్మం జిల్లానే కాక తెలంగాణ ప్రజలు ఎంతోకాలంగా కోరుకుంటున్న భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణ వరం ప్రకటించారు. మేడారం, వేముల వాడ ఆలయాల పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టి ప్రశంసలందుకున్న సీఎం ఇపుడు భద్రాద్రికి కీలక హామీనివ్వడం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలను సంతోసపరిచింది. అయోధ్య రామమందిరాన్ని తలపించేలా భద్రాద్రి రామాలయ మందిరాన్ని తీర్చిదిద్దుతామని ప్రకటించడం ద్వారా బీఆర్ఎస్ కు, బీజేపీకి షాకిచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలను ఆనందపరిచారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొని సీపీఐ శ్రేణులను సమ్మోహ పరచగా, ఎన్టీఆర్, చంద్రబాబుల పేర్లను ప్రస్తావించి టీడీపీ శ్రేణులను ఉత్తేజపరిచారు. బీఆర్ఎస్ గద్దెదిగాలి.. ఊళ్ళలో గద్దెలు కూలాలి అని ప్రకటించి.. బీఆర్ఎస్ విషయంలో కఠినంగా ఉండాలని శ్రేణులను నూరిపోశారు. వామపక్షాలను, టీడీపీని మచ్చిక చేసుకుని.. ప్రజలను ఆనందపరిచి ఖమ్మం కాంగ్రెస్ తో పాటు మిత్రుల్లోనూ సీఎం రేవంత్ జోష్ నింపారు.

(ఖమ్మం, భద్రాద్రి, ఎదులాపురం- మహా నెట్ వర్క్)



- సీపీఐ శత వసంతాల వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి
- ఎక్కడ అన్యాయం జరిగినా ఎదిరించేది ఎర్రజెండానే
- పేదలకోసం మరో వందేళ్ళు పోరాడాలి

# మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

దేశ చరిత్రలో కాంగ్రెస్ - కమ్యూనిస్టుల మైత్రి దేశ ప్రజల పక్షాన చరిత్రాత్మక విధాన నిర్ణయాలు తీసుకున్నాయి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా శత వసంతాల వేడుకకు సీపీఐ పార్టీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీపీఐ శత వసంతాల వేడుకలో పాల్గొనడం ఒక అరుదైన సందర్భం గా సీఎం కొనియాడారు. దేశ చరిత్రలో కాంగ్రెస్ - కమ్యూనిస్టుల మైత్రి సంచలనాత్మక రాజకీయ ఫలితాలనే కాదూ దేశ ప్రజల పక్షాన చరిత్రాత్మక విధాన నిర్ణయాలు తీసుకోవడంలోనూ కలిసి పని చేసిన సందర్భాలు ఉన్నాయి అని గుర్తు చేశారు. మళ్లీ ఐక్యంగా పోరాడి కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించి రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఎక్కడ అ?యాయం జరిగినా కనిపించేది ఎర్రజెండానేనని, పేదల కోసం కమ్యూనిస్టులు మరో వందేళ్ళు పోరాడాలన్నారు.



## పాలేరులో మారుతున్న సమీకరణాలు

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఏదులాపురం మున్సిపాలిటీపై పట్టు సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. శరవేగంగా మారుతున్నాయి.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జూలూరుపాడు, వెంగ న్నపాలెం గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు.